**క్షణికమైన వాంఛలకు పెడదారితొక్కబోయిన ఆ గృహిణికి చివర్కైనా పశ్చాత్తాపం కలిగిందా?**

# అర్మాన్

**సోమర్ల లక్ష్మీరాజ్ కథ**

యువజంటలపై మదన బాణాలు వదులుతూ... కర్తవ్య నిర్వహణలో నిమగ్నమైపోయి అలిని మరిచేసరికి...

కినుక వహించిన మన్మథుడి భార్య రతీదేవి అలిగి కూర్చుందట!

అప్పుడు కానీ.. తను చేసిన పొరపాటు ఏవిటో తెలిసి రాలేదట అతగాడికి!

ఏమరపాటు వదిలి రతీదేవితో సమాగమానికి సన్నద్ధమయ్యాడట ఆ శృంగార పురుషుడు!!

*        *        *

ఇక్కడ సరిగ్గా అతడు ఆ విధంగానే వూహించుకుంటున్నాడేమో...

కానీ ఆమె అతగాడి భార్య కాదు! అందుకే ఆ తత్తరపాటు ఆ మోములో... "ప్లీజ్... ప్లీజ్!" ఓ అడుగు ముందుకేస్తూ అతను...

ఆ మాటల్లో ఓ అభ్యర్థన!

ఆ కళ్లల్లో కోరిక...

"వూహూ! వద్దు! వద్దు! నో... నో.. అయ్ సే..." వీక్‌గా ఆమె కంఠంలోంచి వస్తోన్న తిరస్కారం...

ఊహూ! అతగాడేమీ ఆగలేదు! ఆగాలని అనుకోలేదు కూడా...

చటుక్కున ఆమెను సమీపించి భుజంపై చేయివేసి, ఆ ఫేస్‌ని తనవైపు తిప్పుకుంటూ.... వద్దని ప్రతిఘటించబోతోన్న ఆ అధరాల్ని నెమ్మదిగా ముద్దాడేసేడు!

అంతే! ఆ 'టచ్'తో ఆమె బింకమూ, బిడియమూ ఎటో ఎగిరిపోతూ...

వారించి, నివారించి నిలదొక్కుకోలేక



సతమతమవుతోంటే... ఆ ఒంటిని అణువణువుగా స్పృశిస్తోన్నాడు...

తప్పుని ఘోషిస్తోన్న మనసుని నొక్కిపెట్టేసి... ఇద్దరి మధ్యా వున్న ఇనుప తెరని లాగేస్తూ...

చిత్రంగా, విచిత్రంగా ఆమె ప్రతిస్పందించసాగింది అతగాడి చర్యలకు... చాలు! ఆ మాత్రం రెస్పాన్స్ ఆడదాన్నుండి!

అక్కడి నుండి దూసుకుపోగలడు మగాడు!

అతడి ధాటికి పులకరించిపోతోన్న మేను ఉత్తుంగ తరంగమే అయ్యింది.

ఇంద్రధనుస్సుని స్పృశిస్తోన్న మనస్సుతో .... ఒక్కో వలువా జార్చేస్తూ...

నిస్సహాయంగా నేలరాలిన వస్త్రాలను అసహాయంగా చూస్తూ...

అతడిని తీగలా అల్లుకుపోయింది. ఆ చేతులు పెనవేస్తూ... తను రెచ్చిపోయి అతడిని మరింత రెచ్చగొడుతూ..

కట్ట తెంచుకున్న వాగులా పురుకుతూ అతడిలో ఐక్యమైపోతూ...

తడి తడిబారిన పెదవులతో అప్పుడంది ఆమె మెల్లగా "అయ్ లవ్ యూ బాస్! అయ్ లవ్ యూ సో మచ్!"

మరి మాట్లాడనివ్వలేదు అతను!!

*　　*　　*

"ఓ! గాడ్!" నిద్రలో ఉలిక్కిపడి లేచిందామె!

'ఏవిటీ కల! విపరీతమైనది కాకపోతే!' గుండెలపై చేయి వేసుకుని, కొంచెం నెమ్మదించాకా... మనసులోని కోరికలు కలల రూపంలో వస్తాయిట! అంటే తను.. తను.. అతన్ని కోరుకుంటోందా! అతగాడిని ప్రేమిస్తోందా! ఆ పొందు కోసం తపిస్తోందా! ఎందుకనీ ఆ ఆకర్షణ నుండి తప్పించుకోలేకపోతోందీ... ఎక్కడికి దారి తీస్తుందీ పరిచయం...!! తనలో తనే మథనపడుతూ.. ఆలోచనలతో సతమతమైపోతూ... పక్కకు చూసింది.

ఓ వైపు నిశ్చింతగా నిద్రపోతూ భర్త, పాప కనిపించారు.

ఎటొచ్చీ... నిద్రరానిది, పోనిది ఆమె ఒక్కతే!

కొత్తగా ఉద్యోగంలో చేరింది!

అదీ కంపెనీ సెక్రటరీగా...

అందంగా విసిరే నవ్వు...

మాట్లాడుతోంటే వినిపించే గాంభీరతా...

ఆ కళ్లల్లో సూదంటురాయిలా గుచ్చుకునే చూపు.. ముందుకుపడి, నుదురును ముద్దాడే నల్లటి క్రాఫ్...

ఓహ్! 'రోజా'లోని అరవిందన్‌ని, సుమన్‌ని కలిపినా ఆ హేండ్సమ్‌నెస్ రాదేమో...!

అదిగో ఆ అందగాడే బాస్!

యంగ్ చాప్!

చూసిన మొదటిసారే అతడంటే ఓ యిష్టం...

ఆ యిష్టం పెరిగి పెరిగి వటవృక్షంలా కోరికల మొగ్గలు వేసేస్తూ..

తప్పించుకోలేక పోతోంది!

తప్పు చేద్దామనే నిర్ణయించుకుంది!

ఆ రోజు—

అతగాడు డిక్టేషన్ పూర్తి చేసాక కూడా ఆమె అక్కడ్నుండి కదల్లేదు!

ఎందుకో తలెత్తిన అతను ఇంకా అక్కడే వున్న ఆమెను చూసి ఆశ్చర్యపోలేదు!

ఓ చిన్న నవ్వు నవ్వేస్తూ.. అతి మనోహరంగా...

"ఏవిటీ!" ప్రశ్నించాడు!

"మీరు... మీరు ఈ సండే నైట్ మా

యింటికి డిన్నర్‌కి రావాలి!! ఇది నా 'ఇన్విటేషన్'! వస్తారు కదూ!

అయ్ హోప్ యూ విల్ కమ్..."

గబగబా చెప్పాలనుకున్న మాటలు చెప్పేసింది.!

అర్థం చేసుకున్నవాడిలా తలాడించేడు!

"అయ్ విల్ కమ్!" నవ్వేసేడు కళ్లెగరేస్తూ...!

*    *    *

సండే వచ్చేసింది!

భర్తను క్యాంపుకి పంపేసి...

ఇల్లంతా నీట్‌గా సర్దేస్తూ, డోర్ కర్టెన్స్ మార్చేసి, వాజ్‌ల్లోని ఫ్లవర్స్ ఛేంజ్ చేస్తూ..

మరీ ముఖ్యంగా బెడ్‌రూంని క్లీన్ చేసి.. రూమ్ ఫ్రెషనర్ స్ప్రే చేసి, అద్దంలా వుంచిందా గదిని!

అంతా సర్దాకా.. ఓసారి యిల్లంతా కలియ తిరిగి చూసుకుంటోంటే అప్పుడు జ్ఞాపకం వచ్చిందామెకు కూతురి గురించి!

'అరే! పాప... పాప వుంటే ఎలా! ఇంకేమైనా వుందా! కొంపలంటుకుపోవూ.....!" అనుకుంటూ... హడావుడిగా బేబీని డ్రెస్సప్ చేసి దగ్గర్లోనే వున్న తల్లి గారింటికి పంపించేసింది!

ఇప్పుడామె హృదయం— రెక్కలు విప్పుకున్న విహంగంలా గగనంలో విహరిస్తూ...

టైమెంత అయిందో తెలీదు...

డోర్ బెల్ మ్రోగేసరికి, ఉలిక్కిపడి, వెళ్లి చూస్తే.. అతడు!

అదే నవ్వు! బీ విచ్చింగ్ స్మయిల్!

"హల్లో!" అంటూ 'రెడ్‌రోజెస్ బుకే' చేతికి అందిస్తోంటే ఆ వేళ్లు తాకాయి. ఝల్లుమంది ఆమె ఒళ్లూ, మనసూ రెండూనూ...!


అతడు రానంత వరకూ ఆరాటం...!

తీరా వచ్చాకా భయం!

గుండె అదురుతోంది!

లోలోన ఏదో ఆందోళన...

అతను మాత్రం—



## ఎలా!

ఒరే సుబ్బారావ్! నీ బ్రీఫ్‌కేస్ ఎలాపోయింది! అడిగాడు రవి.

నా ఎదుట సీటు అతను నా బ్యాగ్ చూస్తూండండి అన్నాడు. నేనలా దానివంకే చూస్తూ ఉన్నా అంతే నా బ్రీఫ్ కేసు కొట్టేసాడెవడో విచారంగా చెప్పాడు.

– సుమా రేష్మా
(పెనుగొండ)

డ్రాయింగ్ రూంని చూస్తూనే ''బ్యూటిఫుల్ డెకరేషన్'' అంటూ మెచ్చుకుని...

డైనింగ్ టేబుల్ వైపు నడిచాడు!

మంత్రముగ్ధలా ఆమె ఫాలో అవుతూ...

మౌనంగా డిన్నర్ సర్వ్ చేసింది!

'సుపారీ' అందిస్తోంటే గగుర్పాటు!!

అతని చూపుల్లో చూపు కలపాలనుకుంటూనే...

ఎందుకనో గోడవైపు చూపు సారించేసరికి...

అక్కడ... అక్కడ...

ఎదురుగా వాల్‌పై అందంగా లామినేట్ చేసిన ఫోటో...

తమ మ్యారేజ్ ఫోటో!

అందులో భర్త నిర్మలంగా, నమ్మకంగా తనవైపే చూస్తోన్నట్టు.. ఛెళ్ళు, ఛెళ్ళు, ఛెళ్ళున మనసుని ఎవరో చర్నాకోల్‌తో చరుస్తున్నట్టు...

ఆమె మౌనంగా... ఎటో చూస్తో....

అతను మాత్రం..

ఏ మాత్రం ఆమె ఫీలింగ్స్‌తో సంబంధంలేక..

అసలామె భావాలే తెలీక..


చాలా క్యాజువల్‌గా ''థాంక్స్ ఫర్ యువర్ డిన్నర్!'' అని చెప్పేసి వెళ్ళిపోయాడు!

అప్పుడు..

సరిగ్గా అప్పుడు బరస్ట్ అయింది!

చేతుల్లో మొహం దాచుకుని వెక్కివెక్కి ఏడుస్తూ... మనసులో కల్మషమంతా కడిగేసుకుంటూ రోదిస్తూ... గుండెల్లో దుఃఖాన్ని కళ్ళు ఆనకట్ట వేయలేక...!! కుప్పలా కూలబడింది నేలపై!

*



డిజైన్: ఆర్. తారా బాలకృష్ణ (హైదరాబాద్)